వాయిస్ ఆఫ్ Voice of Vande Bharath
వందే భారత్
VOICE OF VANDE BHARATH
సోమవారం, జులై 20, 2026

# 4వ బెటాలియన్‌ను సందర్శించిన ఏడీజీపీ

◆ పలు సదుపాయాలను ప్రారంభించిన సంజయ్ కుమార్ జైన్

**వరంగల్, వాయిస్ ఆఫ్ వందే భారత్ :** తెలంగాణ అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సంజయ్ కుమార్ జైన్ మంగళవారం 4వ బెటాలియన్‌ను సందర్శించారు. బెటాలియన్ కమాండెంట్ డి.శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది ఆయనకు ఘనంగా గౌరవ వందనం సమర్పించి స్వాగతం పలికారు. అనంతరం బెటాలియన్ ఆవరణలో ఏడీజీపీ మొక్కను నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, దీనికోసం అందరూ తమ వంతు కృషి చేయాలని సూచించారు. బెటాలియన్‌లోని మోటార్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీస్ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎల్.ఎమ్.వి. హైడ్రాలిక్ లిఫ్ట్ షెడ్, వీల్ అలైన్‌మెంట్ సెంటర్, టైర్ చేంజర్ షెడ్, నూతన ధోబీ రూమ్ సౌకర్యాలను ఏడీజీపీ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ సిబ్బంది వద్ద ఉన్న వివిధ అత్యవసర రెస్క్యూ పరికరాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. విపత్తులు ఎదురైనప్పుడు వాటిని ఎలా వినియోగిస్తారనే విషయాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. “ఆపద సమయంలో ప్రాణాలు కాపాడేందుకు రెస్క్యూ పరికరాలను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంచుకోవాలి. విపత్తు నిర్వహణలో సమర్థవంతంగా సేవలందించేందుకు సిబ్బందికి



నిరంతరం శిక్షణ ఎంతో అవసరం.” అని ఏడీజీపీ సంజయ్ కుమార్ జైన్ అన్నారు. అనంతరం బెటాలియన్ కమాండెంట్‌తో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో.. బెటాలియన్‌లో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, మౌలిక వసతులు, శిక్షణా కార్యక్రమాలు, సిబ్బంది సంక్షేమం మరియు భవిష్యత్ ప్రణాళికలపై ఏడీజీపీ విస్తృతంగా సమీక్షించి పలు మార్గదర్శకాలను జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు కె. బాలయ్య, ఈ. వీరన్న, జె. రాజేందర్, ఆర్ఐలు సురేష్ బాబు, విజయ్, రాజిరెడ్డి, రవి, పురుషోత్తం రెడ్డి, సర్వర్, వెంకటేశ్వర్లు, రాజ్ కుమార్, రామ్ ప్రసాద్, కృష్ణతో పాటు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



